శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## దెబ్బతిన్న పంటల్ని పరిశీలించిన శాస్త్రవేత్త శివనారాయణ



**సీతారామపురం మే 16 ప్రభాతవార్త** సీతారామపురం మండలం పరిధిలోని మారంరెడ్డిపల్లి ఆర్‌బికె పరిధిలోని దోడసిద్దాయపల్లి గ్రామంలో ఆత్మడిప్యూటి ప్రాజక్టు డైరక్టర్ జి శివనారాయణ ఆద్వర్యంలో దెబ్బతిన్న ప్రతి పంటలను మంగళవారం సందర్శించడం జరిగింది. రైతులు ఎరువులు మరియు నీటి యాజమాన్య పద్దతులను పాటించకపోవడం వలన పంట దెబ్బతిన్నదని పోటాషియం ఎరువులను రైతులు వాడడం లేదని దీని వలన పంట తెగుళ్ళ బారిన పడుతుందని శివనారాయణ చెప్పారు. ఈ సందర్బంగా సశ్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్‌కుమార్ నాయక్ మాట్లాడుతు ఎండుతెగులు ఆశించడం వలన మొక్కలు ఎండిపోతునాయని దీని నివారణకు ఒక లీటర్ నీటికి ఒక గ్రాము కార్బడిజమ్ కలిపి నేల బాగా తడిచేతట్లు పిచికారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ కె .కిరణ్‌కుమార్‌రెడ్డి, డి ఆర్ సి ఎ.ఒ శ్రీనివాస్ చక్రవర్తి, మండల మరియు ఇఎఎలు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి



**వెంకటాచలం మే 16 ప్రభాతవార్త** విద్యార్థులు విద్య దశ నుంచి ప్రతి ఒక్కరు సమాజంలో తోడ్పాటును ఆదించాలని భాద్యత ఉందని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సుందరవల్లి విద్యార్థులకు సూచించారు. విఎస్‌యూలో మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ. ప్రవేట్ కళశాల అద్యాపకులందరికి కమ్యూనిటి సర్వీస్ ప్రాజెక్ట్ అవగాహన సదస్సును నిర్వహించారు. వీసి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కన్వెన్షన్ డిగ్రీలో భాగంగా విద్యార్థులు సామజిక సృహను పెంపోందించి తమ వంతు భాద్యతగా సమాజాభివృద్దికి పాటుపడాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రము విద్యార్థులు అమలు చేయవలసిన భాద్యత కళశాలు తీసుకోవాలని తెలిపారు. సమాజంలో జీవన పరిస్దితలపై అద్యయనం చేయాల్సి న అవసరం ఉందని తెలిపారు. రిజిస్టార్ రామచంద్రరెడ్డి మాట్లడుతూ కమ్యూనిటి సర్విస్ ప్రాజెక్ట్ అమలు చేయడంతో యానివర్శిటి కళశాల ఆద్యాపకులకు, విద్యార్థులకు, ఎప్పటికప్పుడు సహయ సహకారాలు అందిస్తుందని ప్రాజెక్టు ద్వారా విద్యార్థులు క్రెడిట్‌తో కూడిన మార్కులు పోందుతారని కనుక విద్యార్థులకు కేటాయించిన సమయంలో గ్రామాల్లో పట్టణంలో గాని కమ్యూనిటి సర్వీస్ ప్రాజెక్టును నిబందనలకు లోబడి విదిగా 180 గంటలు పని చేయాలని సూచించారు. ఈకార్యక్రములో డాక్టర్ సునీత, డాక్టర్ మదుమతి, డీన్ విజయ, కమ్యూనిటి డెవలప్మెంట్ కోఆర్దినేటర్ జ్యోత్స్నఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమానికి దాదాపు 70 కళశాలల నుంచి అద్యాపకులు శిబ్బంది పాల్గోన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నెల్లూరు మే 16, ప్రభాతవార్త-వైద్యం** దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా దోమలు ఉత్పత్తి చెందకుండా అరికట్టవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య, డాక్టర్ బ్రిజితలు పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని పెంచలయ్య, మలేరియా అధికారిణి డాక్టర్ బ్రిజితలు జెండా ఊపి ప్రారంభించారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పెంచలయ్య మాట్లాడుతూ పరిసరాల పారిశుధ్య ప్రాధాన్యతపై ప్రజలను చైతన్య పరచి డ్రైడే ఫ్రైడే ప్రాముఖ్యతను తెలియచేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ బ్రిజిత మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలను వివరించి, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించుట ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చన్నారు. దీర్ఘ వ్యాధిగ్రస్తులు వ్యాధికి గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్, బి.శ్రీనివాసరావు, డీఈఎంఓ కె.కనకరత్నం, డిప్యూటీ డిఈఎంఓ, పిఎంపి అసోసియేషన్ సభ్యులు, ఆశ కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దగ్ధమైన ఇంటిని పరిశీలించిన అబ్దుల్



**నెల్లూరు మే 16, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామ హరిజనవాడలో ప్రమాదవశాత్తు దగ్ధమైన పూరి గుడిసెను టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ మంగళవారం పరిశీలించారు. ఆ కుటుంబ యజమాని మస్తానయ్య, పెంచలమ్మలను ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని వారికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఎండలకు ఇల్లు కాలడంతోపాటు ఇంట్లోని గ్యాస్ సిలిండర్ కూడా పేలిందని వారు తెలిపారన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. సర్వస్వం కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు ఒకటి అర జరగుతూంటాయని, అలా జరిగినప్పుడు ధారాళంగా సహాయపడాలని, ప్రభుత్వం చేస్తున్న ఏడు, ఎనిమిది వేల రూపాయలు సహాయం సరికాదన్నారు. తాను తనవంతు సహాయం అందించానని, ప్రభుత్వం నుండి హౌస్ ఫర్ ఆల్ పథకం ద్వారా వారు సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే సౌకర్యం వెంటనే కల్పించాలని, అందుకు కలెక్టర్ రూ.3లక్షలు అందచేయాలన్నారు. గ్రామంలో పట్టపగలు లైట్లు వెలుగుతున్నాయని అధికారులకు సిస్టం లేకుండాపోయిందని మండిపడ్డారు. వ్యవస్థ సరి చేసుకునేలోపు ప్రమాదాలు జరుగుతున్నాయని వీరి ఇల్లు కూడా షార్ట్ సర్క్యూట్ అయ్యే దగ్ధమై ఉండవచ్చుననే అనుమానాన్ని ఆయన అనుమానాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డపనేని.రాజానాయుడు, మన్నెం.పెంచలనాయుడు, మాతంగి.కృష్ణ, ఉయ్యాల.జగన్, బిలుం.శ్రీనివాసులురెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, ఎర్రయ్య, నరసింహులు, సురేష్‌రెడ్డి, జలదంకి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్లోని విభాగాలను తనిఖీ చేసిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మే16, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం లోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల, సిబ్బంది పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మేయర్ స్రవంతి జయవర్ధన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని ఎస్టాబ్లిష్మెంట్, ప్రజారోగ్యశాఖ, టౌన్‌ప్లానింగ్, విభాగాలను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. విభాగాల వారీగా నిర్వహిస్తున్న విధులను, వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగంలోని రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది హాజరురిజిస్టర్, స్పందన ఫిర్యాదుల రిజిస్టర్లను మేయర్ స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా స్పందన, డిస్పాచ్ విభాగం అర్జీలకు నిర్ధిష్ట గడువులోపు పరిష్కారం అందేలా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని మేయర్ కోరారు. విధుల నిర్వహణలో ప్రతిఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్ధతా పాటించి నగరపాలక సంస్థ ఆదేశించిన సేవల ఉత్పాదకతను మెరుగుపర చాలనిమేయర్ అధికారులను ఆదేశించారు.

## పార్క్ స్థలం ఆక్రమణ ఆరోపణలపై విచారణ జరపండి



**నెల్లూరు కార్పొరేషన్, మే16, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఎఫ్.సి.ఐ గోదాముల సమీపం లోని చైతన్యపురి పార్క్ స్థలం ప్రైవేటు వ్యక్తుల పరం చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలుపై విచారణ జరిపి, వాస్తవ నివేదిక వెంటనే అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పార్క్ స్థలాన్ని అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.

# మహిళాభ్యున్నతికి కృషి చేయాలి



**నెల్లూరు అర్బన్, మే16, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబపకు అవసరమైన చర్యలు చేపడుతున్నదని, అందుకు అనుగుణంగా జిల్లాలో అర్హత ఉన్న ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేర్పించి వారికి ఆర్థిక తోడ్పాటు అందించడంతోపాటు మహిళా అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జిల్లా గ్రామభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలోని డిఆర్డిఎ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డితో కలిసి జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలోని డీఆర్డిఏ సమావేశ మందిరంలో జిల్లా హరినారాయణన్, డిఆర్డిఏపిడి సాంబశివారెడ్డితో కలిసి జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుతీరుపై సంబంధిత డిపిఎంలు, ఎపిఎంలు, ఏరియా కోఆర్డినేటర్స్ తో సమావేశమై మండలాల వారీగా సమీక్షించారు. తొలుత జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు జరుగుచున్న స్వయం సహాయక సంఘాల పనితీరు, బ్యాంకు లింకేజి, జగనన్న తోడు, జగనన్న తోడు, జగనన్న పాలవెల్లువ, జగనన్న జీవక్రాంతి, వైయస్సార్ భీమా, వైయస్‌ఆర్ చేయూత, స్రీనిధి, ఉన్నత, హౌసింగ్ లబ్ధిదారులకు రుణాల మంజూరు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు, వైఎస్‌ఆర్ పించన్ కానుక, సిడాప్ కింద అమలు జరుగుచున్న శిక్షణా కార్యక్రమాలు తదితర అంశాలకు సంబంధించిన నిర్ధేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై పిడి సాంబశివారెడ్డి సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అవసరమైన చర్యలు చేపడుతున్నదని, అందుకనుగుణంగా జిల్లాలో అర్హత వున్న ప్రతి మహిళను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు చేర్చించి వారికి ఆర్థిక తోడ్పాటు అందించడంతో పాటు వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించి సమాజంలో ఎస్సీ, ఎస్టి వర్గాలు అర్థికంగా అభివృద్ధి చెందేలా పనిచేయాల్సి న అవసరం వుందన్నారు. వైయస్‌ఆర్ ఫించన్ కానుక వచ్చిన ధరఖాస్తులను వారి అర్హతమేరకు నిర్ధిష్టమైన గడువులో పరిష్కరించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను సీడాప్ వారి సహకారంతో చేపడుతున్న శిక్షణా కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయడంతోపాటు గ్రామీణ యువతకు ఉద్యోగావకాశాలు కల్పనకు ప్రత్యేక శద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డిపిఎంలు, ఏపీఎంలు, ఏరియా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, మే 16ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ ఆదాయాన్ని ఘననీయంగా పెంచేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా తయారయ్యే ఎరువులను రైతులకు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.

గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులంతా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. రికార్డులు నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రజలు కూడా పంచాయతీకి చెల్లించాల్సి న ఇంటి పన్నులు, కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా డీపీవోను ఈవోపీఆర్డీ కల్పన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి , తదితరులు ఉన్నారు.

## ఘాట్‌రోడ్డు పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ఉదయగిరి మే 16 ప్రభాతవార్త** ఉదయగిరిలో జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర ్భంగా ఉదయగిరి ఘాట్ రోడ్డు పరిశీలించిన ఆయన ఘాట్ రోడ్డులో 3.2 కిలో మీటర్లు అటవి శాఖ పరిధిలో ఉన్నందున ఆ రోడ్డు నిర్మాణానికి అవసరమైనా ప్రత్యేమ్నాయ భూములను పరిశీలించడం జరిగింది. ఆటవి శాఖ సిబ్బంది ఘాట్‌రోడ్డు తనీఖి చేశారు. ఆ యన వెంట అటవీశాఖాధికారి ఉమామమేశ్వ ర్‌రెడ్డి, రెవిన్యూ, రోడ్డు భవనాల శాఖ అధికారులున్నారు.

# కావలి ఎమ్మెల్యే అవినీతి అక్రమాలపై నిరంతరం పోరాటం చేస్తాం



**కావలి, మే 16 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి అక్రమాల, మాఫియా దందాలపై నిరంతరం పోరాటం చేస్తామని, ఈ ఎమ్మెల్యేపై సియం చర్యలు చేపట్టే దాకా బిజెపి విశ్రమించదని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలోని హోటల్ నమస్కార్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గం అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. 9 ఏళ్ళ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పాలనలో కావలి నియోజకవర్గానికి ఏమైనా అభివృద్ధి జరిగిందా అంటూ ఆయన ప్రశ్నించారు. తుమ్మలపెంట రోడ్డు, పరిసర ప్రాంతాల్లో ఈ ఎమ్మెల్యే తన బినామీలతో కాలువలు, కుంటలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి అక్రమ లేఅవుట్లు వేసి కోట్లాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడన్నారు. తుమ్మలపెంట రోడ్డు ఇరువైపుల వున్న పెద్ద కాలువలను కబ్జా చేసి అక్రమంగా లేఅవుట్లు వేశారన్నారు. వైకుంఠపురం బ్రిడ్జి నిర్మాణాన్ని గాలికొదిలేసి వైకుంఠపురం, జనతాపేట ప్రాంతాల అభివృద్ధికి గండికొట్టిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ముసునూరు రోడ్డు ధ్వంసమై వేలాది మంది ప్రజల, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుంటే కనీసం మరమ్మతులు కూడా చేయలేని దుస్థితిలో ఈ ఎమ్మెల్యే వున్నారని దుయ్యబట్టారు.

**సియం పర్యటనకు భారీగా ముడుపులు దండిన ఎమ్మెల్యే**

ఇటీవల కావలికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పర్యటన సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పెద్దఎత్తున బెదిరించి ముడుపులు వసూలు చేశాడని భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. వ్యాపారస్తుల్ని, రియల్టర్లను, ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి భారీగా ముడుపుల వసూళ్ళకు ఎమ్మెల్యే పాల్పడ్డారన్నారు. పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్నారు. కావలి నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు, దాడుల, గ్రావెల్ మాఫియా జరగలేదని ఎమ్మెల్యే నిరూపించుకోవాల్సి న బాధ్యత వుందని ఆయన సవాల్ విసిరారు. ఈ నియోజకవర్గంలో జరిగే అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలు, గ్రావెల్ మాఫియా, మద్యం మాఫియాలపై త్వరలో చార్జ్‌షీట్ వేస్తామని హెచ్చరించారు.

**ప్రతిపక్ష నేతలపై అసభ్యపదజాలం తగదు**

కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై వస్తున్న అవినీతి ఆరోపణలకు తట్టుకోలేక, ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగడం దుర్మార్గమన్నారు. తనను 420 గాడు అని, చొక్కా విప్పించుకొని కొట్టించుకున్నోడని, డబల్ రిజిస్ట్రేషన్లు చేసినోడని ఎమ్మెల్యే అనవసరమైన నిరాదారమైన నిందలు వేస్తూ దూషణకు దిగడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని హెచ్చరికలు చేశారు. తాను డబల్ రిజిస్ట్రేషన్లు చేసినట్లు నిరూపిస్తే జిల్లా బిజెపి అధ్యక్షుడుగా రాజీనామా చేస్తానన్నారు. నిరూపించలేకపోతే ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తారా అంటూ సవాల్ విసిరారు. ఎవరు 420 త్వరలో తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుట్టుబోయిన మాధవరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు మద్రి శివప్రసాద్, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు తూమాటి తిరుపతిస్వామి, మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు కామినేని ఉదయలక్ష్మి, కిసాన్ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి ముంగమూరు వెంకటరెడ్డి, ఎస్సీ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం మనోజ్‌కుమార్, బిజెవైయం పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, పసుపులేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రావణసేవ ఉత్సవంలో శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి



**బుచ్చి మే 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారు, అమ్మవారు రావణాసేవ ఉత్సవంలో దర్శనమిచ్చారు. పరమేశ్వరుడికి అత్యంతప్రియ భక్తుడు రావణా బ్రహ్మ ఆయన తన సంగీతంతో పరమేశ్వరుడ్ని మెప్పించి వరాలు పొందాడు. రావణాబ్రహ్మ వీణ చేతబూని తన పదితలలతో ఉన్న అవతారంలో శ్రీమల్లికార్జునస్వామిని, కామాక్షితాయిని తనపైన మోస్తు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు పరవశించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. గ్రామోత్సవం సమయంలో పెద్ద ఎత్తున బాణాసంచిని కాల్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పలగాని సంజీవ కుమార్‌రెడ్డి, పలగాని వైభవర్‌రెడ్డి-దామరమడుగు వారు వ్యవహారించారు. తిరుచా ఉత్సవానికి చెవిరెడ్డి సురేంద్రరెడ్డి-శైలజారెడ్డి వ్యవహారించారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ దబ్బుగుంట వెంకటేశ్వర్లు ట్రస్టుబోర్డు మెంబర్లు తిరువాయి పాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, ఆమూలరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షిస్తున్నారు ,

**నేడు వెండి నందిసేవ ఉత్సవం**

కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి వెండినందిసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించాలని చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు భక్తులకు పిలుపునిచ్చారు.

## నేటి నుండి వింధ్యపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు



**వింజమూరు,మే16(ప్రభాతవార్త):** వింజమూరులోని నైరుతీదిక్కున కొండపై వెలసియున్న వింధ్యపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ప్రారంభమై ఈనెల 21వ తేదీ ఆదివారంతో ముగుస్తాయని వింధ్యపరమేశ్వరి అమ్మవారి భక్తబృందం తెలిపారు. 17న బుధవారం అంకురార్పణ, ఉభయకర్తలుగా శ్రీరాందేవ్ స్వీట్‌స్టాల్ నిర్వాహకులు టి.ముఖేష్-సీతాదేవి వ్యవహరిస్తారు. 18న గురువారం మహాలక్ష్మీ అలంకారం ఉభయకర్తలుగా మోటచింతలపాళెం గ్రామస్తులు వ్యవహరిస్తారని, 19న పార్వతీదేవి అలంకారం , ఉభయకర్తలుగా గంగిరెడ్డిపాళెం గ్రామస్తులు, 20న సరస్వతీదేవి అలంకారం , ఉభయకర్తలుగా లెక్కలవారిపాళెం గ్రామస్తులు, 21 న శాంతిస్వరూపిణి శ్రీవిజయమ్మతల్లి అలంకారం , ఉభయ కర్తలుగా వింజమూరు భక్తబృందం వ్యవహరిస్తారని, మధ్యాహ్నం హరిబాబు, మణిరెడ్డి, రాజన్నవారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని, కావున భక్తులు అధికసంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించాలని , అమ్మవారి కృపకు పాత్రులు కావాలని భక్తబృందం తెలిపారు.

## ఆర్టీసి బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం

**వింజమూరు,మే16(ప్రభాతవార్త):** వింజమూరు మండలం బొమ్మరాజుచెరువు సమీపంలో ఆర్టీసి బస్సు అదుపుతప్పి పక్కకు ఒరిగిపోవడంతో బస్సు లో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగనందున తృటిలో ప్రమాదం తప్పినట్లయింది .కావలి, దుత్తలూరు వరకు హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్నందున మార్జిన సరిగా లేనందువలన రోడ్డు నిర్మాణంలో పాటించాల్సిన జాగ్రత్తలను పాటించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనచోదకులు వాపోతున్నారు. మంగళవారం నెల్లూరు నుండి పామూరు వెళుతున్న ఆర్టీసి బస్సు బొమ్మరాజుచెరువు రాగానే ఎదురుగా వస్తున్న వాహనానికి సైడు ఇవ్వడంతో మార్జిన్ నుండి కిందకు దిగిపోయింది. అదృష్టవశాత్తు బస్సు పడిపోకపోవడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

## మెట్టప్రాంతానికి సాగునీరు అందించడమేధ్యేయం



**వరికుంటపాడు, మే16, ప్రభాతవార్త:** మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి సాగు,త్రాగునీరు అందించడమే ధ్యేయమని ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరు దనుంజయరెడ్డి అన్నారు.మంగళవారం వరికుంటపాడు మండలపార్టీ కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన వై.కా.పమండల నేతల సమావేశంలో ముఖ్యఅతిదిగ నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరి దనుంజయరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగ ఆయన మీడియోతో మాట్లాడుతునేను మెట్టప్రాంతానికి చెందిన వ్యక్తిని రైతుసమస్యలపై అవగాహన కల్గినవాడిని అలాగే ఉదయగిరి నియోజకవర్గానికి అతిసమీపంలో వుండే వ్యక్తినని నాపైకొంతమంది స్తానికేతరుడని అంటున్నారని కాని నేను స్తానికుడనేనని చెప్పారు.త్వరలోనే ప్రజాసమస్యలు పరిష్కరించగలిగిన సమర్దవంతమైన వ్యక్తే ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వస్తారని తెలిపారు.అలాగే తానుకూడ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేసిస్తే పోటీచేసేందుకు సిద్దమని తెలిపారు.తాను 7సంవత్సరాలపాటు కోపరేటివ్‌బ్యాంక్ అధ్యక్షుడిగ మనిచేశానన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపదకాలతో ప్రజలను ఆర్దికంగ నిలబెట్టేప్రయత్నం చేస్తున్నారన్నారు.సచివాలయ వ్యవస్త,గ్రామ వాలంటీర్ల వ్యవస్తద్వార గ్రామ స్వరాజ్యం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువాచ్చరని పొగడ్తలతో ముంచెత్తారు.ఈసందర్బంగ స్తానకి నేతలురెవెన్యూపరంగ ఎం.పి.డి.ఒ కార్యాలయ పరంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అలాగే తహసిల్‌దార్ రాత్రి 11గంటలవరకు కార్యాలయంలో వుంటు తనజేబులు నింపేపనులు తప్ప సామాన్యపనులు పట్టించుకోవడంలేదని దనుంజయరెడ్డి దృష్టికి తీసుకుపోయారు.స్పందించిన ఆయన వై.సి.పి జిల్లా పార్టీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్ళి ఆర్.డి.ఒ ద్వార సమస్యలు పరిష్కిరించేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో జట్.పి.టి.సి సభ్యులు రావెళ్ల నాగేంద్ర,సొసైటి అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం,వై.సి.పి నేతలు బోగినేని శ్రీనివాసులు,గుంటుపల్లి నాగబూషణం,మెట్టుకూరి అమరజీవిరెడ్డి,మస్తానయ్య,చెన్నారాయుడు,బత్తిన రాజేంద్ర,పాలకొల్లు తిరుపతిరెడ్డి, తోడెందుల నరసింహారావు,సర్పంచ్‌లు వెంకటేశ్వరరెడ్డి,సుబ్బారెడ్డి,తదితులు పాల్గొన్నారు.

## మన ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కార్యదర్శిగ రమణయ్య మాదిగ ఏకగ్రీవ ఎన్నిక



**నెల్లూరుటౌన్, వే16, ప్రభాతవార్త:** మన ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కార్యదర్శిగ పోళ్ళూరు రమణయ్య మాదిగను ఏకగ్రీవంగ ఎంపికచేయడం జరిగిందని మన ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్తాపక వర్కింగ్ ప్రసిడెంట్ పల్లాల శ్రీనివాసమాదిగ,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పల్లాల సునీత మంగళవారం సంయుక్తంగ ప్రకటించారు నెల్లూరు నగరంలోని మూలాపేట అరుందతివాడలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్ల కమిటి అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసుల మాదిగ ఆద్వర్యంలో నూతన కమిటి ఏర్పాటుచేసి జిల్లా కార్యదర్శిగ రమణయ్య మాదిగను ఏకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మనఎం.ఆర్.పి.ఎస్ జిల్ల యువజన అధ్యక్షులు వనం కుమార్,జిల్ల ఉపాధ్యక్షులు పైడుపాటి వెంకటేశ్వర్లు,నగర మహిళాధ్యక్షురాలు పైడిపాటి తులశమ్మ, హరిబాబు, శివపెంచలయ్య, నరసయ్య,చిన్న, జనార్దన్,పలువురు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తండ్రి వియోగం



**కొడవలూరు మే 16 ప్రభాతవార్త:** కోవూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తండ్రి పోలంరెడ్డి వెంకురెడ్డి వయస్సు 100 సంవత్సరాలు బెంగుళూరులోని ఒప్రైవేట్ హాస్పిటల్‌లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో తుదిశ్వాస విడిచారు అని కోవూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలిపారు. తాతగారైన పోలంరెడ్డి అంతక్రియలు బుధవారం సాయింత్రం నార్తరాజుపాలెంలోని వారి స్వగృహం నందు బయలుదేరునని ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ కోతల్ని వెంటనే అరికట్టాలి




**కావలి, మే 16 ప్రభాతవార్త:** కావలి పట్టణంలో కరెంటు కోతల్ని వెంటనే ఆపాలని సిపియం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని విద్యుత్ డిఇ కార్యాలయం వద్ద సిపియం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా కార్యక్రమం జరిగింది. ఎలక్ట్రికల్ డిఇ విజయ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపియం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. పట్టణంలో కొన్ని రోజుల నుండి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా కరెంటు కోతలు విధించడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. తాగునీటి సమస్య జఠిలంగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులు అదనంగా పెంచడంతో పాటు ట్రూఅప్ చార్జీలు, ఇతర యూజర్ చార్జీల పేరుతో ప్రజల్ని దోపిడీ చేస్తుందన్నారు. పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు అంతరాయం లేకుండా చూడాలన్నారు. లేనిపక్షంలో ప్రజాందోళనలు చేపడతామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, సిపియం నాయకులు పి.సాయి, వి.బాబురావు, పి.అన్వర్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరరావు, కె.చెన్నయ్య, కె.ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## హైపర్ టెన్షన్‌తో గుండె జబ్బులు




**నెల్లూరు మే 16, ప్రభాతవార్త-వైద్యం :** గుండె జబ్బులు రావడానికి ప్రధానమైన కారణాల్లో హైపర్ టెన్షన్ ఒకటని మెడికవర్ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ విజయ్‌అమర్నాథ్‌రెడ్డి, డాక్టర్ మాలేపాటి.బాలకృష్ణ, డాక్టర్ కడియాల.రాంప్రసాద్, డాక్టర్ జయరాంలు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ హైపర్ టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అకాల మరణాలకు ప్రధాన కారణాల్లో అధిక రక్తపోటుగా పిలిచే హైపర్‌టెన్షన్ అన్నారు. అధికార లెక్కల ప్రకారం ప్రతి 8మందిలో రక్తపోటు కారణంగా గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, మెదడు సంబంధిత ఇబ్బందులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని వారు వెల్లడించారు. హైపర్ టెన్షన్‌తో ఎక్కువగా గుండెపోటుకు గురి అవుతున్నారని వివరించారు. ఇటీవల కాలంలో 30నుండి 40 ఏళ్ళ వయస్సు వారు కూడా గుండెపోటుకు కారణం హైపర్ టెన్షన్ వల్ల మరణిస్తున్నారన్నారు. ఆహార శైలి, జీవనశైలి సరిగా లేకపోవడం, అధిక బరువు, ధూమపానం, ఊబకాయం, మద్యపానం, ఉప్పు అధికంగా తీసుకోవడం తదితర కారణాలతో హైపర్ టెన్షన్ వస్తుందన్నారు. ఏడాదికి ఒకసారైనా గుండె పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. మెడికవర్‌లో తక్కువ ఫీజుతోనే అనుభవజ్ఞులైన వైద్యులతో గుండె సంబంధిత పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, మే 16ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి రుత్వికులు జయప్రకాష్ స్వామి, సుబ్బయ్య స్వామిలు సాంప్రదాయబద్ధంగా అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవం




**ఉదయగిరి మే 16 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గండిపాళెంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ం వైద్యాధికారి శివకల్పనారెడ్డి సూచనలతో జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని ఎస్‌జి నౌషద్‌బాబు,ఏరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈర్యాలీ నిర్వహించి మార్కెట్ బస్టాండ్ నందు కీటకజనిత వ్యాధుల నుండి రక్షణ పొందుటకు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆవుల రోశయ్యయాదవ్,ఎస్‌కె అక్బర్‌బాషా,హెచ్‌ఎస్ బాగ్యం వెంకటేశ్వర్లు,సురేష్‌యాదవ్,మన్సూర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## పండరిభజన శిక్షణా తరగతులు



**కలువాయి మే 16 ప్రభాతవార్త:** పాండురంగడే మనతోడుగా..... పందరి పురంలో ఉన్నాడయ్యా అంటు తన స్వరం నుండి వెలువడే భజన భక్తి గీతాలతో భక్తుల మనన్నలు పొంది భజననేర్పరిలో నిష్టాఘరిష్టుడు పెంచలస్వామి యాదవ్. మండలకేంద్రమైన కలువాయిలో పండరిభజన శిక్షణా తరగతులను గత వారం రోజుల నుండిభజన గురువు కొండెబోయిన పెంచలస్వామి యాదవ్ ఆద్వర్యంలో చిన్నారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈకార్యక్రమంలో 50 మందికి పైగా శిక్షణ పొందుతున్నారు.చిన్నారులకు పంఢరిభజన కోలాటం,ప్రత్యేకంగా శ్రీకృష్ణ లీలతోపాటు ప్రత్యేక విభాగాలలో వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గురువు తెలిపారు.41 రోజులపాటు నిర్వహించే ఈకార్యక్రమం అనంతరం భక్తి శ్రద్దలతో అగ్నిగుండ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇప్పటి వరకు అనేక మండలాలతోపాటు 120గ్రామాలలో అనేక ప్రాంతాలలో తనకు తెలిసిన విద్యాభాసంతో ఎందరికో భజన కార్యక్రమాలు నేర్పించి ఎందరో ప్రముఖులు చేత ప్రశంసలు పొంది గుర్తింపు పొందిన గురువు పెంచలస్వామి యాదవ్ అని నిర్వాహకులు తెలిపారు.

## 600 మందికి మజ్జిగ పంపిణీ చేసిన అద్వి ఫౌండేషన్



**కావలి, మే 16 ప్రభాతవార్త:** కావలి పట్టణం ఎయం బేకరి సెంటర్‌లో అద్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 600 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అద్వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడారు. కావలి పట్టణంలో ఎండలు ఎక్కువుగా వున్నందు వల్ల ప్రజలు బయట ఎక్కువుగా తిరగవద్దన్నారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ సంస్థ సభ్యులు యోగానంద్, విజయ్, జగదీష్, సాయి, శేషయ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్,మే16,ప్రభాతవార్త:** క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యచరణలో భాగంగా నెల్లూరునగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా డోరుటుడోర్ చెత్తసేకరణ,తడి,పొడి చెత్త విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కమిషనర్ వికాస్‌మర్మత్ కోరారు.స్థానిక 39,40డివిజన్ల మూలపేట, మెక్లెన్స్ రోడ్డు,పుట్టా లేఅవుట్,సాయినగర్ శానిటేషన్ మస్టర్ పాయింట్లను మంగళవారం కమిషనర్ ఉదయం 6:30గంటలకు తనిఖీ చేశారు.డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించారు.పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు.అనంతరం స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ చెత్త సేకరణ యూజర్ చార్జీలను ప్రతిఒక్కరూ బాధ్యతగా చెల్లించాలని కోరారు.తడి,పొడి చెత్తనే వాహనాలకు అందించాలని,గృహ వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని,బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామన్నారు.చెత్తను రీసైక్లింగ్ పద్ధతి ద్వారా సేంద్రియ ఎరువులుగా మార్చి తిరిగి వినియోగంలో కి తీసురాగలమని కమిషనర్ ప్రజలకు వివరించారు.వాహనాలకు కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ,డ్రైన్లు, కాలువలు,చెత్తను వేయడం వలన దోమలు వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు .బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని అవగాహన కల్పిస్తూ సచివాలయ పరిధిలో ప్రతిఇంటికి నోటీసులు అంటించాలని,కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యనరకమంలో హెల్త్ అధికారి ,సూపర్వైజర్లు, శానిటషన్ ఇన్స్పెక్టర్లు,సచివాలయ శానిటేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేడుకలు



**అల్లూరు, మే 16 ప్రభాతవార్త:** అల్లూరుపేట మారుతి ఆశ్రమంలో వెలసి వున్న శ్రీ ప్రసన్న సుందర ఆంజనేయస్వామికి హనుమజ్జయంతి వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు కె.సంపత్‌స్వామి ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల నుంచి పూజలు అందుకుంటున్న స్వామి వారు ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు అనంతరం మధ్యాహ్నం విశేష పూల అలంకరణతో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అన్నశాంతి కార్యక్రమాన్ని కర్నూలు వాస్తవ్యులు బండి శ్రీనివాసులురెడ్డి, విజయలక్ష్మి దంపతులు నిర్వహించారు. సాయంత్రం ఆంజనేయస్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు.

## ఆధైర్యపడవద్దు.. ప్రతి కార్యకర్తకి అండగా నిలుస్తాం



**తానంచర్ల(రాపూరు),మే16ప్రభాతవార్త:** మండలంలో దివంగత రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న వారు ఆధైర్యపడవద్దని చెన్ను కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తాము అండగా వుంటామని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు,జిల్లా కేంద్రసహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, పెంచలకోన దేవస్థానం ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలు రాపూరు మండలంలోని చెన్ను వర్గానికి చెందిన నాయకులకు,కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మంగళవారం రాపూరు మండలంలోని తానంచర్ల గ్రామంలో వున్న చెన్ను గార్డెన్స్ లో నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగానే కాక మండలంలోని ప్రతి గ్రామంలో తన బావ మాజి యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి అనేక అభివృద్ధి పథకాలను చెపట్టినట్లు గుర్తు చేసుకోని భావోద్వేగంతో కంటనీరు పెట్టారు. ఆయనను నమ్ముకుని అనేక మంది నాయకులు,కార్యకర్తలు వున్నారని ఆయన మరణంత వారంతా కోంత అయోమయానికి గురైతున్నారన్నారు. ఎవరూ ఆధైర్యపడవద్దని చెన్ను కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి మండలంలో తాము అండగా నిలుస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న, యంపీపీ కుమ్మరగుంట ప్రసన్న, వైసిపి నాయకులు రాపూరు సోసైటీ మాజీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి,నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, అకిలివలస, ఏపూరు, పంగిలి,బోజ్జనపల్లి, తూమాయి,యంవిపురం, శానాయపాళెం సర్పంచ్‌లు చెన్ను పెంచల రెడ్డి, ఏటూరు నాగభూషణం రెడ్డి, పైడిపూల చంద్రమోహన్,జగదీష్, కోఆప్షన్ సయ్యద్, పలువురు యంపీటీసిలు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు హాజరైనారు.

## నాడు నేడు పనలు పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి



**రాపూరు,మే16ప్రభాతవార్త:** రాపూరు మండలంలో జరుగుతున్న నాడు నేడు పేజ్2 పనులను జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవానిమంగళవారం పరిశీలించారు. ఇందులో బాగంగా ఎం.పి.పి.ఎస్ రాపూరు నార్త్, ఎం.పి.పి.ఎస్ రాపూరు హిందూ,ఎంపిపిఎస్ రామిరెడ్డిపల్లి, సైదాదుపల్లి అరుంధతీయ వాడ,ఎంపియూపిఎస్ సైదాదుపల్లి, పాఠశాలలను ఆమె సందర్శించిపనులు పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరంమండలంలో రక్తహీనత కలిగిన విద్యార్దుల నివాసాలకు వెల్లి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో యంఇఓశ్రీనివాసులు, ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,యంఇఓ కార్యలయం సిబ్బంది వున్నారు.

## మహానీయుల జివిత చరిత్రల ద్వారా దేశభక్తి




**రాపూరు,మే16ప్రభాతవార్త:** చరిత్రలో మహావీరుల జీవిత చరిత్రలను చదవడం ద్వారా విద్యార్దులలో దేశభక్తి పేరుగుతుందని రాపూరుగ్రంధాలయ అధికారిణి ధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా మంగళవారం విద్యార్దులచే ఆమేచరిత్రలో మహానీయుల జీవిత చరిత్రలకు సంబందించిన పుస్తకాలను చదివించారు. ఈసందర్బంగా వివిద రంగాలలోపలువురు ఈ దేశానికి చేసిన సేవలను అమె వారికి వివరించారు. ఇటువంటి మహనీయునలను ఆదర్శంగా తీసుకోని విద్యార్దులు ముందుకు వెల్లాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి శీతల పేటిక బహుకరణ



**రాపూరు,మే16ప్రభాతవార్త:** దివంగత రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్ధాం వారి కుటుంబసభ్యులు పార్ధివ దేహాలను చెడిపోకుండా భద్రపరిచే ఫ్రీజర్‌ను రాపూరు ప్రభుత్వ క్లస్టర్ వైద్యశాలకు మంగళవారం అందించారు. ఈ మేరకు ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ సరస్వతికి దీనిని అప్పగించారు. దీంతో పాటు ఆసుపత్రిలో ఆవసరమైన వైద్య పరికరాలను కూడా త్వరాలో ఆందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పరిశీలకుడు,మాజీ జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, పెంచలకోన దేవస్థానం చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలు మాట్లాడుతూ చెన్ను బాలకృష్ణా రెడ్డి జ్ఞాపకార్ధం ఒక ఫ్రీజర్ బాక్సును ప్రభుత్వ ఆసుపత్రికి మరో ఫ్రీజర్ బాక్సును మరో ఎన్‌జిఓ సంస్థకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాపూరు సోసైటీ మాజీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, చెన్ను అశోక్ రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యాక్షురాలు చిగురుపాటి ప్రసన్న, రాపూరు యంపీపీ కుమ్మరగుంట ప్రసన్న, కోఆప్షన్ సయ్యద్,పలు గ్రామాల సర్పంచ్‌లు,పలువురు యంపిటీసీలు, చెన్ను కుటుంబ సబ్యులు వున్నారు.

## నేడు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ రాపూరు రాక



**రాపూరు,మే16ప్రభాతవార్త:** జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సి మేరిగ మురళీధర్ బుదవారం రాపూరుకు రానున్నారు. ఎమ్మెల్సిగా సోమవారం రాజదానిలో ప్రమాణ స్వీకారం చేసిన ఆయన బుదవారం రాపూరు మండలంలోని అకిలివలస గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గోంటారు. అంతంరం రాపూరులో పలు కార్యక్రమాలలో పాల్గోని గూడూరులో నాయకులు, కార్తకర్తలతో సమావేశమైతారు.

## ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చన. సింధూరార్చన

**కావలి, మే 16 ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని శ్రీ లక్ష్మీకాంత స్వామి ఆలయం (విష్ణాలయం) ఆవరణలో వేంచేసి వున్న శ్రీ వీరాంజనేయస్వామికి హనుమజ్జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నాగవల్లీ దళార్చన, సింధూరార్చన, విశేషార్చనలు జరిగాయి. రాత్రి స్వామి వారికి చందనాలంకరణ సేవ,భజన సహిత ఆలయ ఉత్సవం ఎంతో వైభవంగా జరిగాయి. ఆలయ వంశపారంపర్య అర్చకులు నారాయణం రామాచార్యులు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు, పట్టణంలోని ప్రముఖులు, బంగారు, కుదవ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

